ప్రకాశం జిల్లా తేది:21.03.2025

దర్శిలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి తిరునాళ్లు సందర్భంగా భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏ.ఆర్ దామోదర్ ఐపీఎస్ గారు

తిరునాళ్లలో దొంగతనాలు, అసాంఘీక కార్యకలాపాలు జరగకుండా కెమెరాలు మరియు డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా:జిల్లా ఎస్పీ గారు

దర్శి పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీస్ మరియు సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయమును సందర్శించిన జిల్లా ఎస్పీ గారు

దర్శిలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి తిరునాళ్లు సందర్భంగా జిల్లా ఎస్పీ గారు శుక్రవారం అక్కడి భద్రతా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించినారు. ఆలయ పరిసరాలు, ప్రవేశ మార్గములు, క్యూలైన్లను భద్రతా మరియు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు.

జిల్లా ఎస్పీ గారు ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని పోలీసు అధికారులను ఆదేశించారు. దర్శనం నిమిత్తం వచ్చే భక్తులకు కొరకు క్యూ లైన్లు పక్కగా నిర్వహించాలని, ఆలయం లోపల భక్తుల ప్రవేశం, మరల తిరిగి వెళ్లే మార్గాల వద్ద విధులు నిర్వర్తించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. దర్శనానికి వచ్చే భక్తుల వాహనాలు నిలిపే పార్కింగ్ ప్రాంతాలలో వాహనాలు క్రమ పద్ధతిలో నిలిపేయాల చూడాలని , ట్రాఫిక్ అంతరాయం లేకుండా క్రమబద్ధీకరించాలని ప్రయాణికులకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి తిరునాళ్లు ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ సిబ్బందితో పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకున్నామని, పూర్తి స్థాయి బందోబస్తుతో అప్రమత్తంగా ఉంటూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీసు అధికారులతో క్రమపద్ధతిన సమీక్ష నిర్వహించామని, అసాంఘిక చర్యలకు అవకాశం లేకుండా పర్యవేక్షణ చేస్తున్నామని, దర్శనంలో భక్తులు తోపులాటలు లేకుండా తిరునాళ్లు ఘనంగా నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. తిరునాళ్లు జరిగే ప్రాంతంలో సిసి కెమెరాల,డ్రోన్ కెమెరా నిఘా ఏర్పాటు చేసేమన్నారు.

అనంతరం దర్శి పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీస్ మరియు డిఎస్పీ ఆఫీసు లను తనిఖీ చేశారు. సబ్ డివిజన్ పరిధిలో నెలకొన్న పరిస్థితులు, నేర నియంత్రణ, నేరాల ఛేదన మరియు శాంతి భద్రతల అంశాలపై డిఎస్పీ లక్ష్మీనారాయణ గారిని ఆరా తీశారు. శాంతిభద్రతల పరిరక్షణ, మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లల ఫిర్యాదుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణలో కఠినంగా వ్యవహరించాలన్నారు.

జిల్లా ఎస్పీ గారి వెంట దర్శి డిఎస్పీ లక్ష్మి నారాయణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, దర్శి సీఐ రామారావు, త్రిపురాంతకం సిఐ అసన్, సర్కిల్ ఎస్సైలు మురళి, మల్లికార్జున, నాగరాజు మరియు సిబ్బంది ఉన్నారు.












